వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 91 | ఎడిటర్ : తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి | సెప్టెంబర్ 2024 | వెల : రూ 10/-

## ఎవరు పడితే వారు జర్నలిస్ట్ అవతారం

### ఏదిపడితే అది యూట్యూబుల్లో ప్రచారం

- పార్టీ బాకా పత్రికల జర్నలిస్టుల గురించి ఆలోచించాలి
- జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది
- జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి స్థలం అప్పగింత
- రవీంద్ర భారతి కార్యక్రమంలో పెత్త ఎత్తున జర్నలిస్టుల హాజరు



అసలు జర్నలిస్టులు.. ఎవరు మీరే తేల్చండి

హైదరాబాద్

ఎవరుపడితే వారు జర్నలిస్టులుగా అవతారమెత్తి, జర్నలిస్ట్ వృత్తికే కళంకంగా మారారని, అంటి వారిని దూరం పెట్టాల్సిన బాద్యత అసలు జర్నలిస్టులపైన ఉందని సిఎం రేవంతం రెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు, వారి ప్రయోజనాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే ఎవరు జర్నలిస్టులో తెలియని పరిస్థితి ఇప్పుడు దాపురించిందని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్

-మిగతా 2 లో



## వరదబాధిత ప్రాంతాల్లో కేంద్రమంత్రుల పర్యటన

- బాధితులకు అండగా ఉంటామని కిషన్ రెడ్డి హామీ
- వరద సమయాల్లో రాజకీయాలు తగవు
- బీఆర్ఎస్‌కు చురకలంటించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం

ఖమ్మం జిల్లాలో గత వారం రోజుల నుంచి భారీ వర్షం కురుస్తోంది. వానలు దంచికొడుతుండటంతో ఖమ్మం జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. వరద కాలనీలను నీరు ముంచెత్తడంతో ప్రజలు నరకయాతన పడుతున్నారు. ఆదివారం వరద ప్రభావిత ప్రాంతాల్లో

-మిగతా 2 లో



## యూఎస్‌లో రాహుల్

- మూడు రోజుల పర్యటన
- స్వాగతం పలికిన ప్రవాసీ భారతీయులు, ఐఓసీ సభ్యులు
- రెండు దేశాల బంధాన్ని బలోపేతం చేసే చర్చల కోసం ఆసక్తిగా చూస్తున్నా రాహుల్


న్యూఢిల్లీ

కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ యూఎస్ పర్యటన మొదలైంది. ఆదివారం ఆయన యూఎస్‌లో అడుగు పెట్టారు. మూడు రోజుల పాటు ఆ దేశంలో రాహుల్ పర్యటించనున్నారు. ఆయన రాక సందర్భ ంగా అక్కడి ప్రవాసీ భారతీయులు, ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్(ఐఓంసీ) సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. యూఎస్ పర్యటనలో తనకు స్వాగతం పలికిన చిత్రాలను

-మిగతా 2 లో

## బంగాళా ఖాతంలో వాయుగుండం


- పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
- ఎక్కువ ప్రాంతాలకు మోస్తరు వర్ష సూచన



హైదరాబాద్ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం సోమవారం నాడు తీవ్ర వాయుగుండంగా మారే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న తెలిపారు. సోమవారం సాయంత్రం, రాత్రి సమయంలో అది పూరి-దీఘాల

-మిగతా 2 లో

## చెరువుల ఆక్రమణలపై హైడ్రా దూకుడు



- ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాల కూల్చివేత
- దాదాపు మాయమైన మాదాపూర్ సున్నం చెరువు
- సున్నం చెరువును పూడ్చి..బోర్లు వేసి నీటి వ్యాపారం
- అమీన్‌పూర్‌లో ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలు నేలమట్టం
- ఆదివారం తెల్లవారుజాము నుంచే కూల్చివేతలు

మియాపూర్/అమీన్‌పూర్

ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై హైడ్రా కొరడా ఝులిపిస్తున్నది. రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో ఆదివారం తెల్లవారుజామున నుంచే కూల్చివేతలను అధికారులు ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని సున్నం చెరువులో అక్రమ

-మిగతా 2 లో



## ఎమ్మెల్యేల అనర్హతపై నేడు హైకోర్టు తీర్పు

హైదరాబాద్

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు నేడు నిర్ణయం వెల్లడించనుంది. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు సహా పలువురిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ హైకోర్టును ఆశ్రయించింది. దీంతో కోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

-మిగతా 2 లో



## సురేందర్ రెడ్డిది ముమ్మాటికీ ఆత్మహత్యే

### రుణమాఫీ కాకపోవడం వల్లనే బలవన్మరణం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపణ

హైదరాబాద్,

మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేసుకున్న సురేందర్ రెడ్డిది ఆత్మహత్య కాదు.. కాంగ్రెస్ ప్రభుత్వ హత్య అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించిన అంశంపై హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రైతు రుణమాఫీ విషయంలో ఈ ప్రభుత్వం చేస్తున్న వంచన, దుర్మార్గ పద్ధతులపై, అన్నదాతల పట్ల ఆవేదనతో మాట్లాడుతున్నాను. నిన్న రైతు

-మిగతా 2 లో



## డేంజర్ జోన్‌లో ఖమ్మం

### మరోమారు మున్నేరుకు వరద హెచ్చరిక

ఖమ్మం,

ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో ఖమ్మంలోని మున్నేరుకు వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రస్తుతం ప్రవాహం 16 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 24 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. అధికారులు వరద ప్రభావిత కాలనీల్లోని బ

-మిగతా 2 లో

## బుడమేరు గండ్లు పూడ్చివేత



- ఇంకా అడుగులోతు నీటిలోనే పల్లపు ప్రాంతాలు
- కేసరపల్లి వద్ద మరో గండి
- రియల్ ఎస్టేట్ వ్యాపారి గల్లంతు

విజయవాడ

ఎన్‌టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి శాంతినగర్-కవులూరు వద్ద బుడమేరుకు పడిన మూడు గండ్లను ఎట్టకేలకు పూడ్చి వేశారు. రెండు గండ్లను నాలుగు రోజుల క్రితమే పూడ్చి వేసిన అధికారులు మూడో గండి పూడ్చివేతను శనివారం మధ్యాహ్నానికి పూర్తి చేశారు. ఈ గండ్లను సంప్రదాయ పద్ధతిలోనే పూడ్చి వేశారు. అయితే, విజయవాడ దిగువన కృష్ణా జిల్లా గన్నవరం మండలం కేసరపల్లి వద్ద ఆదివారం బుడమేరుకు మరో భారీ గండిపడింది. బుడమేరులో కారుతో సహా కొట్టుకుపోయిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గల్లంలయ్యారు. మొదటి రెండు గండ్ల పూడ్చివేతకు దాదాపు 50 వేల టన్నుల

-మిగతా 2 లో

# ఎవరుపడితే వారు జర్నలిస్ట్ అవతారం

(మొదటి తరువాయి)



సొసైటీకి ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించిన అధికారిక పత్రాలను ఆదివారం రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అధికారికంగా పట్టా పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... కొంతమంది జర్నలిస్ట్‌లు రాజకీయ పార్టీలకు కార్యకర్తలుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జర్నలిస్ట్‌లు హద్దులు దాటి వ్యవహారించకూడదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జర్నలిస్టు సంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ..కొంతమంది జర్నలిస్టులు చీఫ్ మినిస్టర్‌ను చీప్ మినిస్టర్ అంటూ కుర్చీకు ఉన్న గౌరవం పొగొడుతున్నారు. వ్యక్తి నచ్చక పోవచ్చు వ్యవస్థలో గౌరవప్రదమైన పదవికి విలువ ఇవ్వాలి. ఎదుటి వారు విలువలు దాటితే మేము దాటుతాం. అక్రిడిటేషన్ విషయంలో ఈసారి కచ్చితంగా నిబంధనలు ఉంటాయి. జర్నలిస్ట్‌లకు పార్లమెంటరీ పార్టీ వ్యవస్థలో చాలా గౌరవ మర్యాదలు ఉంటాయి. ఇక్కడ ఉన్న వారు ఎలా ఉన్నారో ఆలోచన చేయాలి. కొన్ని సందర్భాల్లో చిట్‌చాట్‌లను సైతం ఇంకొకలాగా రాస్తున్నారు. గతంలో గాంధీ భవన్‌లో సన్నిహితంగా మాట్లాడిన మాటలను రికార్డు చేసిన సందర్భాలు ఉన్నాయి. అందుకోసమే జర్నలిస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి వస్తోంది. ఆరోగ్య శ్రీ కార్డుల విషయంలో ఎవరికి ఎలాంటి అపోహాలు అవసరం లేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.సమాజంలో జర్నలిస్ట్‌ల సమస్యలను దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆనాడే గుర్తించారని తెలిపారు. 11 వందలమంది జర్నలిస్టులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం సంతోషమని చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కొంతమంది బాధ్యతగా వ్యవహరించడం లేదని అన్నారు. రాష్ట్ర విభజన లాంటి అంశాన్నే కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిర్ణయం తీసుకుందని చెప్పారు. జర్నలిస్టుల సమస్యలు తమ ప్రభుత్వంలో త్వరగా పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం స్థలాల స్వాధీన పత్రం అందచేస్తున్నామని అన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న దాని పరిష్కారానికి మాత్రమే తాము పని చేస్తామని

# వరదబాధిత ప్రాంతాల్లో కేంద్రమంత్రుల పర్యటన

(మొదటి తరువాయి)

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వరెడ్డిలు పర్యటించి బాధితులకు అండగా కేంద్ర ప్రభుత్వం ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.... ఇలాంటి విపత్కర సమయంలో రాజకీయాలు ముఖ్యం కాదని.. ప్రజలను కాపాడటమే ముఖ్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. తిర్మలాయపాలెం మండలం రాకాసి తండాలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధితులను పరామర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు చాలా జిల్లాలు జలమయమయ్యాయని చెప్పారు. వరదలకు నష్టపోయిన వారికి అండగా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి మొన్న వ్యవసాయ శాఖ మంత్రి, ఈరోజు కిషన్ రెడ్డి వచ్చి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారని తెలిపారు. కేంద్ర బృందం వచ్చి నష్టాన్ని అంచనా వేసి పంపించాలని కిషన్ రెడ్డి సెక్రటరీకి వరద సాయంపై కీలక ఆదేశాలు జారీ చేశారని అన్నారు. ఇక్కడ జరిగిన విపత్తుని దేశ విపత్తుగా తీసుకోవాలని కేంద్రాన్ని మంత్రి పొంగులేటి కోరారు. ఈ సమయంలో రాజకీయాలు ముఖ్యం కాదు, ప్రజలను కాపాడటమే ముఖ్యమని.. కేంద్ర ప్రభుత్వం చేయూత ఇస్తోందని వివరించారు. తెలంగాణ అంటే గతంలో లాగా ధనిక రాష్ట్రం కాదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి తెలియజేశామని చెప్పారు. విపత్తు మొదలైన రోజే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీ శవాల మీద చిల్లర ఏరుకుంటోందని విమర్శలు చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతిపక్షం ప్రజలను ఆదుకోకుండా కూడా రాజకీయ లబ్ది కోసం పాకులాడుతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపణలు చేశారు.

# చెరువుల ఆక్రమణలపై హైడ్రా దూకుడు

(మొదటి తరువాయి)

నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్‌లో నిర్మించిన శాశ్వత భవనాలు మూడింటిని, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన భారీ షెడ్లు 16కు పైగా నేలమట్టం చేశారు. గతంలో ఈ చెరువు కబ్జాలకు గురవుతుందని ప్రజాసంఘాల నాయకులు.. వివిధ శాఖల అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు ఫిర్యాదులు అందాయి. దీనిపై స్పందించిన హైడ్రా ఆదివారం ఉదయం కూల్చివేతలను ప్రారంభించింది. ఒకవైపు కూల్చివేతలు చేపడుతుండగా చాలా రోజులుగా ఇక్కడ నివాసం ఉంటున్నామని, తమకు నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేతలు చేపడతారని స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే భారీ పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు కూల్చివేతలను పూర్తి చేశారు. శేరిలింగంపల్లి మండలపరిధిలో 26 ఎకరాల్లో విస్తరించి ఉన్న సున్నం చెరువు.. దాదాపు మాయమైపోయిందనే చెప్పాలి. ఈ చెరువు చాలాకాలంగా కబ్జాలకు గురవుతోంది. 2013లో సర్వే నిర్వహించిన ఇరిగేషన్ అధికారులు ఈ చెరువులో 15.23 ఎకరాల్లో నీళ్లు ఉన్నాయని నిర్ధారించారు. 2013లో హెచ్ఎండీఏ 4805 ఐడీ నంబర్ ఇచ్చింది. చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోనే సర్వే నంబర్ 13, సర్వే నంబర్ 14, సర్వే నంబర్ 16 ఉన్నట్టుగా నిర్ధారించింది. ఆ సర్వే నంబర్లలోనే బఫర్ జోన్లు ఉన్నాయి. సున్నం చెరువు ఎన్టీఎల్, బఫర్ జోన్‌లను నిర్ధారిస్తూ 2014 మే 14న నోటిఫికేషన్ జారీ చేశారు. హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్ధారించిన ఎన్టీఎల్‌కు ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. కొందరు కబ్జారాయుళ్లు దాన్ని ముందుకు జరపగా.. ఇంకొందరు ఫెన్సింగే లేకుండా చేశారు. సర్వే నంబర్ 13, 14ల్లో చెరువు భూమి లేకుండా చేయగా, ప్రస్తుతం సర్వే నంబర్ 16పై కబ్జారాయుళ్ల కన్నుపడింది. ఎన్టీఎల్, బఫర్‌జోన్ లేకుండా చేయడానికి గత బీఆర్ఎస్ నేతల సూచనల మేరకు ఇలా రోడ్డు నిర్మించారన్న ఆరోపణలూ ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ మండలం అల్లాపూర్ రెవెన్యూ పరిధిలోకి వచ్చే ఈ చెరువు, రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని గుంట్లబేగంపేట రెవెన్యూ పరిధిలోనూ కొంత ఉంటుంది. రెండు జిల్లాల యంత్రాంగం పట్టించుకోకపోవడంతో కబ్జాకు గురైంది. అంతేకాదు, ఒకవైపు అక్రమ నిర్మాణాలు, మరోవైపు చెరువు పరిసర ప్రాంతాలను మట్టితో కప్పి బోర్లు వేసి నీటి వ్యాపారం చేస్తున్నారు. గతంలో రెవిన్యూ అధికారులు అడపాదడప నీటి వ్యాపారంపై చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఒక్క సున్నం చెరువులోనే 700 ట్యాంకర్లతో వ్యాపారం జరుగుతుందని గతంలో అనేక ఆరోపణలు వచ్చినా పట్టించుకోలేదు. దుండిగల్‌లోని కొత్వా చెరువులో ఆక్రమంగా నిర్మిస్తున్న 11 డూప్లేక్స్ విల్లాలను అధికారులు తొలగించి రెండు ఎకరాల చెరువును తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అ

# డేంజర్ జోన్‌లో ఖమ్మం

(మొదటి తరువాయి)



ాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఖమ్మం మున్నేరు పరివాహక ప్రాంతం డేంజర్ జోన్‌లో ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రికి మళ్లీ వరద వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రెండు రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లన్నీ బ్లాక్ చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఖమ్మంలోని వరద ప్రాంతాల్లో నేడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించనున్నారు. 16వ డివిజన్ దంసాలపురం, తిరుమలాయ పాలెం, రాకాసి తండాలో పరిస్థితులను ఆయన పరిశీలించనున్నారు. వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు. శనివారం రాత్రి మున్నేరు ముంపు ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించారు. ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఆదివారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రానున్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. వరద తీవ్రత పెరిగినా ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆదివారం రాత్రి కలెక్టర్, సీపీ ముంపు కాలనీల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. మరోవైపు ఎగువన ఉన్న మహబూబాబాద్, గార్ల, బయ్యారం మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది.

# బంగాళా ఖాతంలో తీవ్ర వాయుగుండం

(మొదటి తరువాయి)

మధ్య తీరం దాటే అవకాశం ఉందనీ, అది పశ్చిమ, వాయువ్య దిశగా సాగుతూ బెంగాల్, జార?ండ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగే సూచనలున్నాయని తెలిపారు. తెలంగాణ మీదుగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా కొనసాగుతున్నాయని చెప్పారు. వీటి ప్రభావం వల్ల రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయనీ, పలుజిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. గాలులు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వీస్తాయని పేర్కొన్నారు. కొమ్రంభీమ్ అసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడొచ్చు. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఆదిలాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షం కురిసే అవకాశముంది.

# యూఎస్‌లో రాహుల్

(మొదటి తరువాయి)

సోషల్ మీడియా వేదికగా రాహుల్ పంచుకు న్నారు. టెక్సాస్, డల్లాస్‌లో తనకు లభించిన స్వాగతం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నానని రాహుల్ రాసుకొచ్చారు. ఈ పర్యటనలో రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసే అర్థవంతమైన చర్చలు, అంతర్‌దృష్టితో కూడిన సంభాషణలలో పాల్గొనేందుకు తాను ఎంతో ఆసక్తితో చూస్తున్నానని ఆయన వివరించారు. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత అమెరికా పర్యటనకు రావటం రాహుల్‌కు ఇదే తొలిసారి. ఆదివారం డల్లాస్, టెక్సాస్‌లో, 9,10 తేదీలలో వాషింగ్టన్ డిసి లలో రాహుల్ పర్యటిం చనున్నారు. కాగా, రాహుల్ వెంట ఐఓసీ చీఫ్ శామ్ పిట్రోడా ఉన్నారు.ం

# సురేందర్ రెడ్డిది ముమ్మాటికీ ఆత్మహత్యే

(మొదటి తరువాయి)

సురేందర్ రెడ్డి రుణమాఫీ జరగలేదని ఆత్మహత్య చేసుకున్నారు. మేడ్చల్ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు చెట్టుకు ఉరేసుకున్నాడు. 9 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన రైతుల పాలిట యమపాశంగా మారింది. దానికి సాక్ష్యం సురేంద్ రెడ్డి ఆత్మహత్య. ఆయన తన సూసైడ్ నోట్‌లో స్పష్టంగా రాశారు. బ్యాంక్ పాస్ బుక్ మీదనే సూసైడ్ నోట్ రాశారు. నా చావుకు కారణం క్రాప్ లోన్ మాఫీ కాకపోవడం. నా చావుకు కారణం క్రాప్ లోన్ చిచ్చు. సురేందర్ రెడ్డితో పాటు ఆయన తల్లి.. ఇద్దరు ఒకే రేషన్ కార్డులో ఉండడం వల్ల రుణమాఫీ కావడం లేదు. ఇద్దరికి క్రాప్ లోన్ ఉంది. రేషన్ కార్డు ఒకటే ఉండడంతో ఒక్కరికే రుణమాఫీ అవుతుందని అన్నారు. దాంతో తీవ్ర కలత చెంది సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని హరీశ్‌రావు తెలిపారు. ఈ సూసైడ్ నోట్ సాక్షిగా రేవంత్ రెడ్డిని అడుగుతున్నా.. పంద్రాగస్టు నాడు రుణమాఫీ అయిపోయిందని చెప్పావు..? అయిపోతే సురేందర్ రెడ్డి ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడు. మీరే చెప్పారు కదా రేషన్ కార్డుతో లింక్ లేదని. రుణమాఫీ గైడ్ లైన్స్ వచ్చిన రోజే అసెంబ్లీలో ప్రెస్ మీట్ పెడితే.. రేషన్ కార్డుతో లింక్ లేదని కొద్ది గంటలకు చెప్పారు. కానీ లింక్ ఉన్నది.. కాబట్టే బ్యాంక్ మేనేజర్లు రేషన్ కార్డు ప్రకారం రుణమాఫీ చేశారు. అందుకే సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. ప్రభుత్వం చెబుతున్న మాటలకు చేతలకు పొంతన లేదని స్పష్టమవుతుంది. రుణమాఫీ లబ్దిదారులను ఆంక్షల పేరుతో వేధిస్తున్నవ్. నీవు పన్నిన పన్నాగం రైతుల మెడకు ఉరి తాడైందని మండిపడ్డారు. ఈ 9 నెలల కాలంలోనే 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డిని చూసి ఊసరవెల్లులు కూడా సిగ్గుపడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. నీ పాలన ఎలా ఉందంటే ఎన్నికల ముందు ఒక మాట, కుర్చీ ఎక్కిన తర్వాత ఒక మాట, బ్జడెట్‌లో ఒక మాట, పార్లమెంట్ ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత ఒక మాట.. పూటకో మాట మాట్లాడుతున్నావ్. పొద్దు తిరుగుడు పువ్వు కంటే వేగంగా మారుతున్నవ్. ఊసరవెల్లులు కూడా నిన్ను చూసి సిగ్గుపడుతున్నాయి. ఎన్నికల ముందు ఏం చెప్పవ్.. అప్పులు తెచ్చుకోండి డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తా అన్నావ్.. కుటుంబానికి ఒక్కరికే చేస్తా అని చెప్పలేదు కదా..? అని హరీశ్‌రావు నిలదీశారు.

# బుడమేరు గండ్లు పూడ్చివేత

(మొదటి తరువాయి)

మెటీరియల్ వినియోగించారు. బుడమేరు కరకట్ట పనులు ఇంకా కొనసాగుతున్నాయి. వరద మరింత పెరగకుండా ఉండేందుకు కరకట్టను మరో నాలుగు అడుగులు ఎత్తు పెంచేందుకు రెండో లేయర్ పనులను యుద్ధప్రాతిపదికన కొనసాగిస్తున్నారు. ఎగువ ప్రాంతాల్లో శనివారం నుండి కురుస్తున్న వర్షాలతో బుడమేరులో ఇంకా మూడడుగుల మేర సుమారు మూడు వేల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. గండ్లు పూడ్చివేత పనులను ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రేయింబళ్లు దగ్గరుండి పర్యవేక్షించారు. కరకట్ట పటిష్టత పనులను కూడా ఆయన పర్యవేక్షిస్తున్నారు. ఆర్మీ, ఎన్‌డీఆర్‌ఎఫ్ అధికారులు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

**తగ్గిన వరద ఉధృతి** బుడమేరు ప్రధాన గండ్ల పూడ్చివేతతో ముంపు ప్రాంతాల్లో వరద నీరు తగ్గింది. ముంపు నుంచి కొద్దిగా తేరుకుంటున్నారు. పునరావాస కేంద్రాలు, బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో తలదాచుకున్నవారు తమ ఇళ్లకు తిరగి వెళ్తున్నారు. అయితే, శనివారం నుంచి కురుస్తున్న వర్షాలతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి మంత్రి లోకేష్ సహాయ చర్యలను పర్యవేక్షిస్తున్నారు. 2 వేల ఎకరాల్లో పంటలు మునక బుడమేరుకు మరో భారీ గండిపడడంతో రెండు వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. జగనన్న కాలనీ నీటిలో తేలియాడుతోంది. మచిలీపట్నం మండలం హుస్సేన్‌పాలెం గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కలిదిండి ఫణికృష్ణ (40) హైదరాబాద్ నుండి కారులో గన్నవరం-కంకిపాడు ప్రధాన రహదారిలో వస్తుండగా పొంగిపొర్లుతున్న బుడమేరులో కారుతో సహా కొట్టుకుపోయి గల్లంతయ్యారు.

## బీసీ కమిషన్ మెంబర్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ మేడిశెట్టి



ప్రజా స్వేచ్ఛ చేర్యాల : ప్రశ్నించే గొంతుక,జేఏసీ ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమ నాయకురాలు, ప్రాంత బీసీ నాయకురాలుగా ఎనలేని సేవలు చేసి తెలంగాణా రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ గా నియామకమైన బాల లక్ష్మి కి చేర్యాల మాజీ ఎంపీపీ, రాష్ట్ర బీసీ సంఘం ఉపాధ్యక్షుడు మేడిశెట్టి శ్రీధర్ ఫోన్ లో బాల లక్ష్మి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శ్రీధర్ మాట్లాడుతూ.. తమ సేవలను ప్రభుత్వం గుర్తించి ఒక మహిళ బీసీ బిడ్డకు బీసీ కమిషన్ మెంబర్ గా నియమించడం చాలా సంతోషకరమన్నారు. ఇచ్చిన పదవికి న్యాయం చేస్తూ మంచి పేరు ప్రఖ్యాతలు పొంది ఇంకా ఉన్నంత స్థాయి పదవులు పొందాలని అలానే వెనుక బడిన బీసీ సంఘాలకు ప్రభుత్వం నుంచి వచ్చే ఎలాంటి సంక్షేమ పథకాలైన మన ప్రాంతానికి ఎక్కువ చొరవ చూపాలని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు కౌన్సిలర్ పశ్చిమడ్ల సతీష్ గౌడ్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి నాజర్, చేర్యాల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అవుశేర్ల వెంకటేష్ లు ఉన్నారు.

## రంగారెడ్డి జిల్లా కోర్టులో ఘనంగా వినాయక చవితి వేడుకలు



ప్రజా స్వేచ్ఛ రంగారెడ్డి జిల్లా రంగా రెడ్డి జిల్లా కోర్టులో వినయక చవితి సందర్భంగా పుజాకార్యక్రమంలో పల్గొన్న సంఘం అధ్యక్షులు కొండల్ రెడ్డి,ఉప అధ్యక్షలు రాజెందర్ రెడ్డి, ప్రధానాకర్యదర్శి గలగారి కృష్ణా, గడ్డమీద అశోక్, రంగా ప్రవిణ్ కుమార్, పి.అరవింద రెడ్డి, అండెకర్ అశోక్, శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్,ప్రవిణ్ గౌడ్, రాధాకృష్ణా రెడ్డి మొదలగు న్యాయవాధులు.

## కూసుమంచి పోలీస్ హెచ్చరిక



ప్రజా స్వేచ్ఛ/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం కూసుమంచి మండల ప్రజలకు సోమవారం, మంగళవారం వరకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన ఉన్నందువలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి పోలీస్ వారు హెచ్చరించారు. వర్షాలు, వరదల సమయంలో ప్రజలందరు అప్రమత్తంఉండాలి,ఏ ఒక్క రు కూడా ఇంటి నుంచి బయటికి రాకుండా జాగ్రత్త వహించవలసిందిగా ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. వరద ముంపు ప్రాంతాల్లో ముందుగానే పునరావస కేంద్రాలకు వెళ్లాలని పోలీసు వారు హెచ్చరించారు. పలు ప్రాంతాల్లో వాగుల్లో దాటడం,చేపలు పట్టడం లాంటి వాటికి వెళ్లకుండా ఈ మూడు రోజులు అందరూ జాగ్రత్త తీసుకోవాలంటున్న అధికారులు ఈ వర్షాభావం లో ఎటువంటి ప్రమాదం జరిగిన ఏమైనా ఆటంకాలు లేదా అవరోధం ఏర్పడిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కూసుమంచి పోలీస్ అధికారులు కోరారు. కూసుమంచి %ాఅ 8712659133 కూసుమంచి 8712659132

## సిపిఎం మోటార్ సైకిల్ యాత్రను విజయవంతం చేయాలి

### -సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్




ప్రజా స్వేచ్ఛన్యూస్ ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్నటువంటి బునాదిగాని కాల్వ పనులను పూర్తిచేసి గోదావరి జలాలు అందించాలని సెప్టెంబర్ 10,11 తేదీలలో జరిగే సిపిఎం మోటార్ సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ కోరారు.అడ్డగూడూర్ మండల కేంద్రంలో ప్రారంభం అయ్యి బునాదీ గానీ కాల్వ పరివాహక ప్రాంత మండలాల గుండా బయలుదేరి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం ముగుస్తుంది.పార్టీలకు అతీతంగా అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు

# బీసీ కమిషన్ కొత్త చైర్మన్ కీలక వ్యాఖ్యలు..!!

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్
తెలంగాణలో స్థానిక ఎన్నికల సమరం వేడెక్కుతున్నది. స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ఈ క్రమంలో బీసీ కమిషన్ కొత్త చైర్మన్ గా నియమితులైన నిరంజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే బీసీ కులగణన చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. తెలంగాణలో బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ సంఘాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ%ొ% సమాజ శ్రేయస్సు తన ప్రధాన ఎజెండా అని, సమాజంలో శ్రేయస్సు ఉండాలంటే జనాభాలో మెజారిటీ ఉన్న బీసీలు తమ వాటా కావాలని కోరుతున్నారన్నారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ సైతం చేస్తున్నారని, రాష్ట్రంలో కులగణన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఆ లక్ష్యం దిశగా బీసీ కమిషన్ పని చేస్తుందన్నారు. గత బీసీ కమిషన్ కులగణన విషయంలో ఎంత మేరకు పని చేసిందో వివరాలు తెప్పించుకుని వాటిని పరిశీలించి తామెంత త్వరలో




పూర్తి చేయగలమో చేస్తామన్నారు. అన్ని బీసీ కుల సంఘాలు సహకరిస్తే ఎన్నికల లోపే కులగణన చేయడం అసాధ్యం. అందుకు బీసీ సంఘాలు ఆందోళన బాటలో కాకుండా సహకారం బాటలో ఉండాలని కోరారు. బీసీ కుల సంఘాలు ఆందోళన పడాల్సిన అవసరం గానీ ఆందోళన చేయాల్సిన అవసరం గాని లేదన్నారు. కులగణన విషయంలో బీసీ కమిషన్ కు ఏ విధంగా సహకరించాలో అనే దృక్పథంతో ఆలోచన చేయాలన్నారు.
-తెలంగాణలో స్థానిక ఎన్నికల సమరం వేడెక్కుతుంది స్థానికల సంస్థల ఎన్నికల కంటే ముందే బిసి కుల గణనా చేయాలని ఆలోచన ప్రభుత్వం ఉందన్నారు

తెలంగాణలో బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ సంఘాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు మన బీసీ కమిషన్ కొత్త చైర్మన్ అయినా నిరంజన్ గారు ఒక ప్రకటనలు తెలిపారు . ఆ ప్రకటనను చూసి తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ చేర్చి ఒక ప్రకటనలో ఆనందం వ్యక్తం చేశారు




తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# కొత్త పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానం

-ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసీసీ
- బీసీ నేతకే పట్టం కట్టిన కాంగ్రెస్
-నిజామాబాద్ జిల్లాకు రెండో సారి పీసీసీ పదవి
-ఎన్ఎస్ యూఐ నుంచి ఎదిగిన నేత

ప్రజా స్వేచ్ఛ హైదరాబాద్
తెలంగాణ పీసీసీ చీఫ్ గా బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ను నియమిస్తూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన మహేశ్ కుమార్ ఎన్ ఎస్ యూ ఐ లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. బీసీ నేతగా పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారు. టీపీసీసీకి నూతన అధ్యక్షు డిగా బీసీ సామాజిక వర్గ నేతనే నియమించాలన్న నిర్ణయానికి వచ్చిన అధిష్ఠానం.. మహేష్ కుమార్ గౌడ్, మధు యాష్కీ గౌడ్లలో ఎవరిని ఎంపిక చేయాలన్న దానిపై తుది కసరత్తు చేసింది. ఎట్టకేలకు మహేశ్ కుమార్ గౌడ్ పేరును పియాలన్ని పైకంటె ఇనబత్తుతుంది. వట్టేదలకు మీవారి మాల వలుసు ఖరారు చేసింది. టీపీసీసీకి నూతన అధ్యక్షుడి నియామకం కోసం అధిష్టానం పెద్దలు.. సీఎం రేవంత్రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పలుమార్లు భేటీ అయ్యారు ఇటీవల ముగ్గరినీ ఢిల్లీకి పిలిపించుకున్న అధిష్టానం.. వారి నుంచి అభిప్రాయాలు తీసుకుంది. ఈ భేటీలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేత రాహుల్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. బీసీ నేతల్లో వడపోతల తర్వాత మహేష్ కుమార్ గౌడ్, మధు యాష్కీల పేర్లు తుది పరిశీలనలో నిలిచాయి. ప్రస్తుతం






తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న మహేష్ కుమార్ టీపీసీసీ సంస్థాగత అంశాలూ చూస్తున్నారు. విద్యార్థి దశ నుంచీ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న అధిష్టానం.. ప్రస్తుతానికైతే మహేష్ కుమార్ గౌడ్ వైపు మొగ్గు చూపింది. నిజామాబాద్ జిల్లా నుంచి నిజామాబాద్ జిల్లాకు రెండో సారి పీసీసీ చీఫ్ పదవి దక్కింది. గతంలో పీసీసీ చీఫ్ దివంగత నేత ధర్మపురి శ్రీనివాస్ సేవలందించారు. వైఎస్ తో కాంబినేషన్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పార్టీని అధికారంలోకి తెచ్చారని పేరుంది. ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కు పీసీసీ చీఫ్ పదవి దక్కడం విశేషం. నిజామాబాద్ జిల్లా భీమ్ గల్ మండలం రహత్ నగర్ గ్రామంలో 24మే 1966 న జన్మించిన మహేశ్ కుమార్ గౌడ్ విద్యార్థి దశలోనే రాజకీయాల్లోకి వచ్చారు. 90వ దశకంలో ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీలో పలు దశకంలో ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా సేవలందించారు. కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు చేపట్టారు. 1994లో డిచ్ పల్లి, 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2013 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేశారు. పీసీసీ కార్యదర్శిగా, అధికార ప్రతినిధిగా, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా సేవలందించారు. రేవంత్ రెడ్డి సేవలు కొనియాడిన అధినాయకత్వం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడంతో సీఎం రేవంత్ రెడ్డి పాత్రను ఏఐసీసీ కొనియాడింది. పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా శక్తివంచన లేకుండా శ్రమించారని పేర్కొంది.

# కష్ట పడ్డ వారికి కాంగ్రెస్ పార్టీలో ప్రాధాన్యత ఉంటుంది







తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ఎల్ బీ నగర్ స్వేచ్ఛ ప్రతినిధి సెప్టెంబర్ 08:
టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇస్లావత్ కిషన్ నాయక్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా నియమితులైన మహేష్ కుమార్ గౌడ్ ని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీపీసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇస్లావత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం బడుగు బలహీన వర్గాలకు ఎంపికతో పెద్దపీట వేసిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ నిజామాబాద్ గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ చదువుతున్న సమయంలో విద్యార్థి దశలో ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, 1986లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా, జాతీయ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా పని చేశాడు. ఆయన ఆ తరువాత 1994లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో డిచ్‌పల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా చిన్న వయస్సులోనే పోటీ చేసి ఓటమిపాలయ్యాడు. మహేష్ కుమార్ 2013 నుండి 2014 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా పని చేశారు. కాంగ్రెసు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు గా అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటు లో ఉంటూ నేడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా నియమితులవ్వడం గర్వకారణం అని అన్నారు. కలసిన వారిలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఎరుకొండా రాము, టీపిసిసి నాయకులు బట్టు జగన్ యాదవ్ వడిత్య రమేష్ నాయక్ , ఎస్టీ సెల్ నాయకులు పాల్గొన్నాను

# వినాయక మండపంను అడ్డుకోవడంతో ఘర్షణ

**-ఒక వర్గం వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**
**-తమ స్థలంలో వినాయక మండపం ఏర్పాటు చేయవద్దు**
**-పోలీసులు ఏకపక్షంతో వ్యవహరిస్తున్నారు**
**-దాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**





కూకట్ పలిప్రజా స్వేచ్ఛ
కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో వినాయక మండపం ఏర్పాటు చేయడంతో ఒక వర్గం అడ్డుకోవడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. వివరాల్లోకి వెళితే కూకట్ పల్లి మండలంలోని ఖైతలాపూర్ విలేజ్ సర్వేనెంబర్ 1007లో భూమి కోర్టు వివాదం లో ఉంది. ఖైతలాపూర్ కు చెందిన డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రవీందర్ లకు చెందిన స్థలంలో మరో వర్గం వినాయక చవితి సందర్భంగా అక్కడ వినాయక మండపాన్ని ఏర్పాటుచేసి వినాయక ప్రతిమను ప్రతిష్టించే ప్రయత్నం చేశారు. తమ స్థలంలో వినాయక ప్రతిమ ఏర్పాటు చేయవద్దంటూ స్థలానికి చెందిన డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మహేష్ లు అడ్డుకున్నారు. రెండు వర్గాలకు చెందిన వారు ఘర్షణకు దిగారు. ఒక వర్గం వారు అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మహేష్ లను పోలీసులు అదుపులోకి తీసుకొని అల్లాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ స్థలంలో గతంలో అనుమతి లేకుండా బోర్లు వేశారని తాము ఫిర్యాదు చేస్తే ఆ బోర్లను రెవెన్యూ అధికారులు సీజ్ చేశారని తెలిపారు. అయితే అదే స్థలంలో మరో వర్గం వారు వినాయక మండపం ముసుగులో భూకబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఈ విషయమై తాము అల్లాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. అయితే తాము అడ్డుకునే ప్రయత్నంలో పోలీసులు తమపైనే కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

# వినాయక ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

**-వినాయక మండపంలో శ్రీశైలం యాదవ్ దంపతుల ప్రత్యేక పూజలు**



బాలానగర్ ప్రజా స్వేచ్ఛ
సిద్ది గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని శ్రీశైలం యాదవ్ దంపతులు పేర్కొన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బాలానగర్ యాదవ్ కాలనీలో గణేష్ మండపంలో మొదటి రోజు పూజ ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్యుడికే టీపీసీసీ పట్టాభిషేకం

**-నూతన టీపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షణీయం..**
**-కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిపిసిసి ప్రతినిధి నందమూని దత్తాత్రేయ**



బాలానగర్ ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా మహేష్ గౌడ్ కుమార్ గౌడ్ అత్యంత సమర్ధవంతుడు, సౌమ్యుడని, రాజకీయంగా అన్ని విధాల అభివృద్ధి చెందాలని, టిపిసిసి పగ్గాలు మహేష్ కుమార్ గౌడ్ ఇవ్వడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని, తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఎంపిక సరైనదేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి ప్రతినిధి నందమూని దత్తాత్రేయ ముదిరాజ్ ఆకాంక్షించారు. నూతన టిపిసిసి అధ్యక్షుడిగా ఎంపికైన మహేష్ గౌడ్ ఎన్నిక పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారనీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉందని గుర్తు చేశారు. ఎన్ఎస్‌యూఐ నుంచి ఆయన పార్టీలో ఎదిగారనీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 , 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారనీ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన ఉన్నారని పేర్కొన్నారు. మహేష్ గౌడ్ ఎంపికతో టిపిసిసి మరింత బలోపేతంగా మారుతుందని దత్తాత్రేయ ఆశాభావం వ్యక్తం చేశారు.

## గణనాథుడి ఆశీస్సులతో

# సమాజం సుభిక్షం

**-బీఆర్ఎస్ నాయకులు నాగేందర్ నాయక్**
**-వేలంపాటలో దక్కించుకున్న లడ్డుకి 57 వేల రూపాయలు అందజేత**



బాలానగర్ ప్రజా స్వేచ్ఛ
గణనాథుడి ఆశీస్సులతో సమాజం సుభిక్షంగా ఉండాలని ఆ గణనాథుని మనస్ఫూర్తిగా కోరుకున్నట్టు బీఆర్ఎస్ నాయకులు నాగేందర్ నాయక్ అన్నారు. తొలి పూజలందుకునే వినాయకుడు విఘ్న నివారకుడే కాదు.. సకల కళలకు, విజ్ఞానానికి మూల స్వరూపుడనీ, అలాంటి వినాయకుడిని ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో పూజించాలని మూనస్ఫూర్తిగా కోరుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలని తెలిపారు. బాలనగర్ సేవాలాల్ చౌరస్తాలో లడ్డు వేలం పాటలో 57 వేల రూపాయలకు దక్కించుకున్న లడ్డుకు నగదు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురిసిన వర్షాలతో రైతు కర్షకులు, కార్మికులు, ప్రజలు పాడిపంట చల్లగా ఉండాలని ఆ గణనాథుని పూజలో వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ నాయక్ బద్రునాయక్,భాస్కర్ నాయక్, రవీందర్ నాయక్, శ్రీను నాయక్, అమర్ సింగ్ నాయక్, రామచందర్ నాయక్ సూర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలకు సిఐ విరాళం

**-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**




బాలానగర్ ప్రజా స్వేచ్ఛ
బాలనగర్ మండలం గ్రామ పంచాయితీ అమ్మపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి భద్రతగా సీసీ కెమెరాలకు 10000 రూపాయలు విరాళంగా ఇచ్చి గొప్ప మనసు చాటుకున్న జడ్చర్ల సీఐ నాగార్జున గౌడ్ నిజంగా అభినందనీయులని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. అదేవిధంగా ఆలయంలోపల ఎలాంటి సంఘటనలు జరగకుండా గ్రామ ప్రజలు అడిగిన వెంటనే స్పందించి బాలనగర్ మండల్ ఎస్సై తిరుపాజి ఆద్వర్యంలో గ్రామ పెద్దలు, యువకులకు నగదు అందజేయడం జరిగింది. ఆలయ పరిరక్షణ కోసం సీఐ తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు హర్షంవ్యక్తం చేసి వారికి మా అమ్మపల్లి గ్రామం తరుపున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

# అందరివాడు మహేష్ కుమార్ గౌడ్

**-టీపీసీసీ నూతన రథసారధి మహేష్ గౌడ్ ఎంపికతో పార్టీ మరింత బలోపేతం..**
**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి కిష్టయ్య**



శంషాబాద్ ప్రజా స్వేచ్ఛ
పార్టీకి ఎంతో సౌమ్యుడు, అందరివాడు, రాజకీయంలో ఎంతో అనుభవజ్ఞులు, టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేష్ గౌడ్ రాజకీయంగా అన్ని విధాల అభివృద్ధి చెందాలని, టిపిసిసి పగ్గాలు మహేష్ కుమార్ గౌడ్ ఇవ్వడం ద్వారా పార్టీ మరింత బలోపేతం అవుతుందని, తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఎంపిక సరైనదేనని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ ఆకాంక్షించారు. నూతన టిపిసిసి అధ్యక్షుడిగా ఎంపికైన మహేష్ గౌడ్ ఎన్నిక పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నారనీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉందని గుర్తు చేశారు. ఎన్ఎస్‌యూఐ నుంచి ఆయన పార్టీలో ఎదిగారనీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 , 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారనీ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన ఉన్నారని పేర్కొన్నారు. మహేష్ గౌడ్ ఎంపికతో టిపిసిసి మరింత బలోపేతంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కేంద్ర మంత్రిని కలిసిన విలీన



ప్రజా స్వేచ్ఛ
ముంపు మండలాల నాయకులు కేంద్ర పౌర విమానాల శాఖ మంత్రి అయిన కింజరపు రామ్మోహన్ నాయుడు ని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నీ ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చిత్ర పటం శాలువాతో సత్కరించి ప్రసాదాలు తలంబ్రాలు అందించారు.అలాగే నాలుగు మండలాల్లో పోలవరం కట్టడం వల్ల వచ్చే సమస్యల గురించి వివరించి ఇక్కడ ప్రజలకు పోలవరం వల్లన కలుగుతున్న ఇబ్బందులను అలాగే పునరావాసం ఆర్ అండ్ అర్ ప్యాకేజీ వంటి సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఇలా ముంపు మండలాల్లో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించి కేంద్ర మంత్రి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .అలాగే త్వరలో ముంపు మండలాలను పర్యటిస్తానని చెప్పినారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త బాచినేని రామకృష్ణ , ఎటపాక మండలం ఐ టి డి పి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ తదితరులు అన్నారు.

# విశ్వకర్మ యజ్ఞానికి అందెల శ్రీరాములు కు ఆహ్వానం



మహేశ్వరం నియోజకవర్గం ప్రజా స్వేచ్ఛ
మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గుడ పరిధిలోని చప్పిడి అడవిరెడ్డి గార్డెన్ లో సెప్టెంబర్ 22 న నిర్వహించే విశ్వశాంతికై శ్రీ మద్విరాట్ విశ్వకర్మ మహాయజ్ఞ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శనివారం రోజున బీజేపీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ కాంటెస్టెడ్ ఎంఎల్ఏ అందెల శ్రీరాములు యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేసి, యజ్ఞ కర్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వానించిన శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ కులాలకు అతీతంగా లోక కల్యాణం కోసం చేస్తున్న ఈ యజ్ఞానికి తప్పకుండా హాజరవుతానని ఈ విశ్వకర్మ మహా యజ్ఞం విశ్వబ్రహ్మణులు ఒక్కరిదే కాదు అని ఈ యజ్ఞం అన్ని కులాలది అని విశ్వకర్మ భగవానుడు విశ్వసృష్టి కర్త అని ఆయన అన్నారు, ఈ మహా యజ్ఞానికి హిందూ బందువులందరు తప్పక హాజరవ్వాలని పిలుపునిచ్చారు, అలాగే యజ్ఞం నిర్వహిస్తున్న శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం విశ్వకర్మ యజ్ఞ కమిటీ చైర్మన్ నారోజు కుమారస్వామి చారి, అధ్యక్షులు అవాంచ మురళి చారి బండికట్ల వెంకటేష్ చారి, కలకొండ శ్రీనివాస్ చారి, కుందనం రవికిరణ్ బోడుపల్లి వీరాచారి, రాళ్లబండి మాణిక్యం, మహిళ నాయకులు రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలి పోయిన కుటుంబ సభ్యులను పరామర్శించి 25kgల బియ్యం సహాయం-పద్మ అనిల్ ముదిరాజ్





**తలకొండపల్లి ప్రజా స్వేచ్ఛ**
తలకొండపల్లి గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి గ్రామానికి చెందిన పోతుగంటి యాదయ్య, భార్య చెన్నమ్మ ఇల్లు కూలిపోయి భార్య భర్తలకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. తల్లోజు ఆచారి పిలుపు మేరకు తక్షణ సహాయం కింద పద్మ అనిల్ ముదిరాజ్ తాజా మాజీ ఉప సర్పంచ్, BJYM కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ 25 KGల బియ్యం వారి కుటుంబానికి సహాయంగా అందించి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. తలకొండపల్లి MRO గంగారెడ్డి కి సమాచారం అందించి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి చేరేలా చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య, యువ నాయకులు నూకం రమేష్, పద్మ గణేష్, వికాస్, నరేష్, రాజు, వెంకటేష్, మహేందర్, శేఖర్, మధు, పాల్గొన్నారు.పద్మ అనిల్ ముదిరాజ్ తాజా మాజీ ఉప సర్పంచ్-తలకొండపల్లి.

# గ్రామాల అభివృద్దే నా ఎజెండా..

**-పదవిలో ఉన్నా లేకున్నా పాటుపడతా..**
**-ఏడుగుట్టల తండా గ్రామసభ (రచకట్ట) నిర్మాణానికి మాజీ ఎంపీటీసీ వెంకట్రాం నాయక్ చేయూత..**
**-సొంత డబ్బులు మూడున్నర లక్షలతో నిర్మాణ పనులు పూర్తి..**
**-వెంకట్రాం నాయక్ ను అభినందించిన గ్రామస్తులు**



**బాలానగర్ ప్రజా స్వేచ్ఛ**
రాజకీయంలో ఉంటూ చెరగని ముద్ర వేసుకొని గ్రామాభివృద్ధికి తాను సైతం ముందుకు వచ్చి ప్రజల మన్ననలను పొందుతూ గ్రామసభ (రచకట్ట) నిర్మాణానికి శ్రీకారం చుట్టిన వెంకటరావు నాయక్ నిజంగా అభినందనీయులని పలువురు గ్రామ ప్రజలు వెంకట్రామ్ నాయక్ ను అభినందిస్తున్నారు. బాలనగర్ మండల పరిధిలోని ఏడుగుట్టల తండాలో ఉమ్మడి తిరుమలగిరి మాజీ ఎంపీటీసీ నేనావత్ వెంకట్రాం నాయక్ తన( 3.5 లక్షల) సొంత నిధులతో గ్రామ సభ వేదిక (రచ్చబండ) నిర్మించడం జరిగింది. తన కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ సభ వేదికను ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఏడుగుట్టల తండా గ్రామ పెద్దలు, గ్రామ బంజారా యూత్ అసోసియేషన్ వారు కలిసి వెంకట్రాం నాయక్ కుటుంబ సభ్యులను శాలువా పుష్పగుచ్చాలతో సన్మానించడం జరిగింది. మాజీ ఎంపిటిసి వెంకట్రామ్ నాయక్ మాట్లాడుతూ ఏడు గుట్టల తండ గ్రామపంచాయతీకి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలైనా ముందుండి నిర్వహిస్తానని, గ్రామ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. గ్రామాల అభివృద్ధి తన ప్రధాన ఎజెండాని, పదవిలో ఉన్నా లేకున్నా తాను ఒకే విధంగా ఉండి అభివృద్ధి పనులు చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ చందు నాయిక్, రాంజీ నాయిక్, మాజీ సర్పంచ్ హన్మంతు నాయిక్, శంకర్ నాయిక్, డబ్లీ హేన్మంతు నాయిక్, తిరుమలగిరి రాంజీ నాయిక్, మంగిలాల్ నాయిక్, నరేష్, హతిరాం నాయిక్ తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షాలకు నష్టపోయిన ఇండ్లకు ప్రభుత్వం ద్వారా

# నష్టపరిహారానికి పగడ్బందీగా చర్యలు జిల్లా కలెక్టర్





**-ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు ప్రభుత్వం అండగా ఉంది**
**-మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండల్**
**-క్షేత్రస్థాయిలో భారీ వర్షాలకు నష్టపోయిన ఇండ్లను పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రజా స్వేచ్ఛ**
ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హవేలీ ఘన్పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించి అధిక వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం అండగా ఉందని హవేలీ ఘన్పూర్ మండలంలో భారీ వర్షాలకు 25 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని,01 పూర్తిస్థాయిలో నష్టం వాటిలిందని తెలిపారు కూలిపోయే దశలో ఉన్న ఇండ్లలో నివసించే వారికి వెంటనే ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ భవనాలలో పునరావాసం కల్పించాలని అన్నారు కూలిపోయిన ఇండ్లకు గాను ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో భారీ వర్షాలు వరద నష్టాన్ని యుద్ధ ప్రాతిపదికన అంచనా వేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని వివరించారు. గ్రామంలో ప్రజలు వ్యక్తిగత శారీరక, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించి సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి , వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో ప్రజలను జ్వరాలు బారిన పడకుండా రక్షించడానికి పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ నవీన్ సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

**-అధ్యక్షులను సన్మానించి ఉప్పల శ్రీనివాస్ గుప్త**



**హైదరాబాద్ ప్రజా స్వేచ్ఛ**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ. మహేష్ కుమార్ గౌడ్ ని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన TPCC ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది అని ఆయన అన్నారు.

# భక్తి శ్రద్ధలతో గణపయ్యకు పూజలు



**కద్తాల్, ప్రజా స్వేచ్ఛ**
వినాయక చవితి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కడ్తాల్ మండల -కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పండుగ సందర్భంగా మండపాలను సర్వంగా సుందర్భంగా తీర్చిదిద్దారు. విద్యుత్ వెలుగులు, మామిడి తోరణాలతో నిర్వాహకులు చుడ ముచ్చటగా అలంకరించారు. శనివారం మైసిగండి గ్రామంలో వినాయక చవితి సంద ర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడికి టిపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, దుద్యానాయక్, మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, శేఖర్ గౌడ్, జోహార్ లాల్, ఉత్సవ కమిటీ చైర్మన్ హిరా సింగ్, యువజన సంఘం సభ్యులు, మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వర్షాలు బాగా పాడి పంటలు సమృద్ధిగా పండి. రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని గణనాథుని వేడుకున్నా మని వారు అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో హర్య నాయక్, రామవత్ పత్య, లక్ష్మణ్, అమ్రు నాయక్, యాదగిరి, రెడ్యా నాయక్, వినోద్ నాయక్, రాందాస్ నాయక్, దశరథ్, శివ, ప్రవీణ్, సత్య, రామ్, కిషన్, శంకర్, నరేందర్, గోపాల్, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరలు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం జిల్లా నాయకుల సమావేశం

**-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ముదిరాజ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి**



**ప్రజా స్వేచ్ఛ ఆర్సీ:**
తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకుల సమావేశం శారద ఫంక్షన్ హాల్ పెద్దమ్మ గడ్డ రోడ్డు ముఖ్యఅతిథి జాతీయ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీష్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా నాయకుల సమావేశంలో బీసీ డీ నుండి బీసీఏకు గత ప్రభుత్వం సంక్షేమ మేనిఫెస్టోలో వచ్చిన హామీ మేరకు ప్రభుత్వంలో 52 లక్షల జనాభా ఉన్నప్పటికీ తెలంగాణ ప్రాంతాల్లో అన్ని రంగాల్లో వెనుకకు నెట్టబడ్డాము తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో కూడా ముందుండి పోరాటం చేశాము నిన్న నీటిపారుదల సంఘంలో మరియు ఇతర వృద్ధుల పైన ఆధారపడి జీవిస్తూ అత్యంత నిరుపేద స్థాయిలో ఉండి నిత్య ఉద్యమ రంగాల్లో కాక రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నాము భారత రాజకీయ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికల 2023 అభయస్తం మేనిఫెస్టో దృష్టిలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వాగ్దానం చేసిన విధంగా అమలు చేయాలని సంఘాల్లో అభివృద్ధి చెందాలంటే బీసీడీ నుండి బిసిఏ కు మార్చాలని లేకుంటే మరో ప్రభంజనాన్ని బలోపేతం చేయడానికి ముదిరాజులు అందరం ఒకే మాటపై ఏకతాటిపై గ్రామాల నుండి బలోపేతం చేయడానికి ఇచ్చిన హామీ మేరకు మచ్చ సొసైటీ లో 1000 కోట్ల 75% సబ్సిడీ ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి వరంగల్ జిల్లా యూత్ కన్వీనర్ కాట కుమారస్వామి చెన్నారావుపేట మండల అధ్యక్షుడు హంసభద్రయ్య నెక్కొండ మండలం అధ్యక్షులు కుంట సారయ్య ఉపాధ్యక్షులు ముద్ర పోయిన నాగరాజు సింగం వెంకటేశ్వర్లు కోల సతీష్ బండారు రవి గోవర్ధన కృష్ణ వర లక్ష్మణ్ కుంట సుభాష్ సింగం రాజు బండారు యాకయ్య నల్లబెల్లి మండలం నీల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# మరోమారు పొంచి ఉన్న ముంపు ముప్పు

**-మున్నేరు పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-అధికారులూ కూడా అప్రమత్తంగా ఉండాలి**

**-రెవెన్యూ మంత్రి పొంగులేటి**



ప్రజా స్వేచ్ఛ ఖమ్మంజిల్లా బ్యూరో ఖమ్మం : వరుణుడు మరోమారు తన ప్రతాపాన్ని చూపించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో మున్నేరు పరివాహక ప్రాంతవాసులు అందరూ ముందస్తు జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.శనివారం సాయంత్రం నుంచి మళ్ళీ ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న నేపథ్యంలో ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్ల తో మాట్లాడి తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం మున్నేరు తో పాటు ఇతర ప్రాంతాల ముంపు బాధితులను పరిస్థితిని అంచనా వేసి పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.ఆయా నియోజకవర్గ,మండలాల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని కోరారు. ఆహార పానీయాలకు కూడా ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.రోడ్ల పై వాహనాల రాక పోకల పైనా శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

# ఖమ్మంలో"శ్రీరామ కళా నామ శతకం"పుస్తకావిష్కరణ

**-డాక్టర్ గజల్ శ్రీనివాస్ చేత పుస్తకావిష్కరణ**



ప్రజా స్వేచ్ఛఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : ఆదివారం నగరంలోని స్వర్ణ భారతి కళ్యాణ మండపంలో నామ రామారావు రచించిన శ్రీ రామ కళా నామ శతకం అనే పుస్తకం వెంకట రాణా ప్రతాప్ సభా అధ్యక్షతన డాక్టర్ గజల్ శ్రీనివాస్ చే ఆవిష్కరణ జరిగినది. ఈ సందర్భంగా గజల్ శ్రీనివాస్ కొన్ని గజల్స్ పాడి వినిపించారు.అనేకానేకమైన స్వీయ అనుభవాలతో జీవితాన్ని కాచి వడబోసి కష్టనష్టాలను దగ్గర నుంచి చవిచూసి విచరితమైన హృదయంతో ఏదో చెప్పాలనే తపనతో అక్షరాన్ని ఆశ్రయించి ఏదో ఒకలా కాకుండా వేమన మార్గంలో ఆటవెలది చందస్సులో తన అనుభవాన్ని లోకానికి వెల్లడి చేయాలనుకుని భక్తి జ్ఞాన వైరాగ్య దృక్పథంతో సందేశాత్మకంగా రచించబడిన ఈ శ్రీరామ కళా నామ శతకము మరియు తమ షష్టిపూర్తి సందర్భంగా ఈ మహోత్సవం చేయుట జరిగినది.ఈ పుస్తకాన్ని ప్రేమతో తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు లక్ష్మయ్య నరసమ్మలకు అంకితం ఇచ్చాడు.ఈ కార్యక్రమం కోటగిరి వెంకట నరసయ్య వెంకట రాణా ప్రతాప్ కవులు రచయితలు కుటుంబ సభ్యులు బంధువులు స్నేహితులు మధ్య అంగరంగ వైభవంగా జరిగినది.

# రాజమణి కుటుంబానికి మాలోత్ కవిత పరామర్శ



ప్రజా స్వేచ్ఛ ప్రతినిధి, కేసముద్రం/మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల అర్పణపల్లి గ్రామానికి చెందిన కేంచ మోగిలి భార్య కేంచ రాజమణి ఆదివారం రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివదేహన్ని మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అలాగే వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ జానీ, మోడం రాజు,గంధసిరి సోమన్న,బబ్బురు ఉప్పలయ్య,ఈర యాదమ్మ,కేంచ కట్టయ్య సైదులు,వెంకటమల్లు సింగని యాకన్నా,నరేష్,భరత్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు.

# ఇది ప్రజల ప్రభుత్వం,వరద బాధితుల కోసం ఎంత ఖర్చైనా వెనుకాడం





**-వరద ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-డిప్యూటీ సీఎం బట్టి**

**-దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలు,చెరువుల పునర్నిర్మాణానికి అంచనాలు రూపొందించాలనీ ఆదేశాలు**

ప్రజా స్వేచ్ఛ ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం : వరదల కారణంగా ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఎడతెరిపి లేకుండా భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లా మొత్తం అతలాకుతలం అవుతుంది. వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న ప్రజలను పరామర్శించడంలోనూ వారి కష్టాలు తెలుసుకోవడంలోనూ వారి ఇబ్బందులు తీర్చేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. అత్యంత సాహసోపేతంగా ముందుకు సాగారు. అడుగడుగునా బాధితులకు భరోసా కల్పిస్తూ.. అధికారులకు ఆదేశాలు ఇస్తూ ముందుకు వెళ్లారు. గండ్లు పడ్డ రహదారి గోడ పైనుంచి ముందుకు వెళుతూ నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. శనివారం రాత్రి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఖమ్మం జిల్లా కేంద్రంలో నేరు ప్రభావిత ప్రాంతాలను, పునరావాస కేంద్రాలను పరిశీలించారు. బాధితులతో ముఖాముఖి మాట్లాడి ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆహారం వైద్యం మంచినీళ్లు అందుతున్న తీరుపై ఆరా తీశారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎంత ఖర్చు అయినా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం 24 గంటలు పనిచేస్తుందన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బొక్కల గడ్డ పునరావాస కేంద్రం, మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మరో మన రాష్ట్ర కేంద్రాల్లో డిప్యూటీ సీఎం ఏర్పాట్లను పరిశీలించారు. అర్థరాత్రి ఒంటిగంట సమయంలో ఖమ్మం అర్బన్ మండలం, దోమసాలాపురం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు. మున్నేరు కాల్వకు క్రమక్రమంగా వరద పెరుగుతున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, చుట్టుపక్కల ప్రజలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను ఆదేశించారు. వారి వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో విస్తృత పర్యటన భారీ వర్షాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మధిర నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం విస్తృత పర్యటన చేశారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి వరద బాధితులకు భరోసా ఇచ్చారు.. దెబ్బతిన్న ప్రాంతాల్లో సాహసోపేతంగా పర్యటించారు.దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జిలు,చెరువుల పునర్నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయిన మృతి చెందిన రెండు బాధ్యత కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఆదివారం ఉదయాన్నే ముదిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.. తదుపరి చిరుమర్రి గ్రామంలో వరద నష్టం ప్రాంతాల్లో పరిశీలించారు. ముదిగొండ మండలం కమలాపురంలో నీట మునిగిన జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. ఆరడుగుల మేర మట్టితో నింపాలని, చదువులో దెబ్బతిన్న కాలువను పునర్ నిర్మించాలని ఆదేశించారు. అయ్యవారిపల్లె, వల్లభి గ్రామాల్లో తెగిన చెరువు కట్టలు నీట మునిగిన పంట పొలాలను తెగిపోయిన రోడ్డును పరిశీలించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులకు అంచనాలు రూపొందించాలని, రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. చింతకాని మండలం మత్కేపల్లి నామవరం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గట్టు బంధం చెరువు ప్రవాహం వల్ల మతికేపల్లి తిరుమలాపురం రహదారి మీద భారీగా గండ్లు ఏర్పడ్డాయి రోడ్డు ఎక్కడికక్కడికి కోతకు గురైన రోడ్డును పరిశీలించారు.వాగుల నుంచి వంకల నుంచి ఉద్ధతంగా ప్రవహిస్తున్న నేటితో చెరువులు ఎక్కడికి అక్కడికి కట్టలు తెగతున్నాయి. తుమ్మలమ్మ చెరువు, మూడు నేరేడు చెరువులు, చిన్నగోపతి, లచ్చగూడెం, నల్ల చెరువులకు వరద పోటెత్తడంతో మ తికేపల్లి గచ్చిబండ్గం వద్ద ఆ నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. ఒకవైపు భారీ వర్షం కురుస్తున్న పరిస్థితులు ప్రమాదకరంగా ఉన్న వీటన్నింటినీ తోసి రాజని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆయా ప్రాంతాలను నేరుగా వెళ్లి పరిశీలన చేశారు.వరద ఉధృతికి జరిగిన మొత్తం నష్టాన్ని వెంటనే అంచనాలు వేసి నివేదికల సిద్ధం చేసి పంపాలని ఉన్నతాధికారులను ఉప ముఖ్యమంత్రి మట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. మకేపల్లి గ్రామంలో గురైన ఇండ్లను కూడా ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరిశీలించారు. మధిర మండలం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం భవన మరమ్మతులు, వైద్య సామాగ్రి, డాక్టర్ల నియామకానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధుర మండలం చిలుకూరు పరిధిలో వైరా, కట్టలేరు కలిసి ఉధృతంగా రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోడ్డుపై రెండు అడుగుల ఎత్తులో నీళ్లు ప్రవహిస్తున్న ముఖ్యమంత్రి రోడ్లపై నడుచుకుంటూ పరిశీలించారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయి కన్నుమూసిన మధుర నియోజకవర్గంలోని దెందుకూరు గ్రామవాసి నన్నెబోయిన పద్మావతి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పక్షాన ఐదు లక్షల రూపాయల చెక్కును డిప్యూటీ సీఎం అందజేశారు. ఇదే తరహాలో భారీ వర్షాలకు కొట్టుకుపోయి మృతి చెందిన ఎర్రుపాలెం మండలం భవానిపురం గ్రామానికి చెందిన మలిశెట్టి సాంబశివరావు కుటుంబానికి 5 లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## కురుమ సంఘం ఆధ్వర్యంలో 10 లక్షల చెక్కును సీఎం రేవంత్ రెడ్డికి అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ప్రజా స్వేచ్ఛ న్యూస్, ఆలేరు ఆర్సీ : వరద బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ కు కురుమ సంఘం ఆధ్వర్యంలో 10 లక్షలు విరాళం.ఆకాల వర్షాల వల్ల తెలంగాణలో వరదలతో సర్వస్వం కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన కురుమ సంఘం. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి తెలంగాణ కురుమ సంఘం తరఫున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు ఎగ్గె మల్లేశం , భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పది లక్షల రూపాయలు చెక్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పల్లెర్లలో ఇరువురు మృతుల కుటుంబాలను పరామర్శించిన తాజామాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా



ప్రజా స్వేచ్ఛ ,ఆలేరు ఆర్సీ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో వస్తుపుల బిక్షమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు ఆయన కుటుంబాన్ని మాజీ జడ్పిటిసి కో డిత్యాలా నరేందర్ గుప్తా పరామర్శించాడు. నరేందర్ గుప్తా మాట్లాడుతూ వస్తుపుల బిక్షమయ్య కుటుంబానికి నేను మన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది. ప్రభుత్వం నుండి ఏ పథకాలు వచ్చినా మీ ఇంటికి చేరేటట్టు చూసుకుంటాము అని మాట్లాడారు.అనంతరం ఇదే గ్రామానికి చెందిన సోలిపురం నర్సిరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుటుంబాన్ని తాజా మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్తుపుల సైదులు వస్తువుల ఎల్లయ్య మేడి చంద్రయ్య సంఘపాకా నరసింహ వస్తువుల అంజయ్య మరియమ్మ శివమ్మ లింగమ్మ సుగుణ వస్తుపుల మల్లేష్ సంఘపాక సతీష్ వస్తుపుల ఎల్లయ్య, సోలిపురం సిద్ధారెడ్డి, కృష్ణా రెడ్డి, మేడి చంద్రయ్య, లక్ష్మమ్మ, సిద్ధమ్మ, స్వరూప

## బిజినెస్

# సమయం లేదు ఇన్వెస్టర్స్.. ఎస్‌బీఐ పెట్టుబడిదారులకు చివరి ఛాన్స్..

మరికొద్ది రోజుల్లో వడ్డీ రేట్ల తగ్గింపులు ప్రపంచ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు ప్రారంభించనున్నాయి. ఈ క్రమంలో పెట్టుబడిదారులు చివరి అవకాశాన్ని కోల్పోకుండా ఉండేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక సదవకాశం గడవును పొడిగించింది. అయితే ఆఖరిసారి పథకం గడువును సెప్టెంబర్ 30, 2024 వరకు పొడిగించింది. దీంతో పెట్టుబడిదారుల చూపు ఈ పెట్టుబడి స్కీమ్ పై కొనసాగుతోంది. 400 రోజులకు పెట్టుబడిపై సాధారణ కస్టమర్‌లు గరిష్టంగా 7.10 శాతం వడ్డీని, సీనియర్ సిటిజన్ కస్టమర్‌లు అదనంగా 50 బేసిస్ పాయింట్లు అంటే 7.60 శాతం వడ్డీని అమృత్ కలాష్ అందిస్తోంది. స్కీమ్ కింద ఇన్వెస్టర్లు గరిష్ఠంగా రూ.2 కోట్ల వరకు సొమ్మును డిపాజిట్ చేసేందుకు ప్రభుత్వ బ్యాంక్ సదవకాశాన్ని అందుబాటులో ఉంచింది ఇటీవలి కాలంలో రిజర్వు బ్యాంక్ దేశీయ బ్యాంకుల్లో తగ్గిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆందోళన వ్యక్తం చేసిన తర్వాత అనేక బ్యాంకులు




ఆకర్షనీయమైన వడ్డీ పథకాలను ఇన్వెస్టర్ల కోసం చేరువచేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రత్యేక డిపాజిట్ స్కీమ్ కు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు కస్టమర్లు తమకు సమీపంలోని బ్యాంక్ బ్రాంచిని సందర్శించవచ్చు. పథకం కింద డబ్బును దాచుకునేందుకు ఇన్వెస్టర్లు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడి వంటి వివరాలను అందించాల్సి ఉంటుంది.

## షాకింగ్ న్యూస్.. రూ.2000లోపు డిజిటల్ చెల్లింపులపై 18% జీఎస్టీ..!



జరగనున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో రూ.2000 లోపు జరిపే డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్ డిజిటల్ చెల్లింపులపై జీఎస్టీ వసూలు చేయాలని కేంద్రం చూస్తున్నట్లు వార్తా నివేదికలు సాధారణ చెల్లింపుదారులను ఆందోళన కలిగిస్తోంది 18 నివేదిక ప్రకారం చిన్న చిన్న లావాదేవీలపై 18 శాతం జీఎస్టీ విధించడం వల్ల చిరు వ్యాపారులపై పెను ప్రభావం పడుతుందని పేర్కొంది. 2016లో డీమానిటైజేషన్ తర్వాత దేశంలో డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. అందుకే దేశంలో 2016 నుంచి యూపీఐ, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్‌ల వినియోగం గణనీయంగా పెరిగాయి. ఈ క్రమంలో డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు రూ.2000 కంటే తక్కువ ఉన్న డెబిట్, క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై సేవా పన్నును కేంద్ర ప్రభుత్వం తొలగించింది. ఈ క్రమంలో భారతీయ ప్రజలు డిజిటల్ లావాదేవీలకు మారారు అయితే 2017లో మోదీ ప్రభుత్వం భారతదేశంలో జీఎస్టీని వ్యాట్ స్థానంలో ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాబోయే %+ఙ% కౌన్సిల్ సమావేశంలో రూ.2000 లోపు చెల్లింపులపై జీఎస్టీ పన్నును తీసుకురానున్నట్లు తెలుస్తోంది. రేజర్ పే, అమెజాన్ పే, జస్ పే వంటి పేమెంట్ గేట్‌వే సైట్‌లు ప్రతి లావాదేవీకి 0.5 శాతం నుంచి 2 శాతం మధ్య వ్యాపారుల నుంచి వసూలు చేసే రుసుముపై కొత్తగా కేంద్రం జీఎస్టీ విధించనున్నట్లు వార్తా కథనాలు చెబుతున్నాయి. అయితే వ్యాపారులపైనే ఈ పన్ను పరోక్షంగా ఉంటుంది కాబట్టి సాధారణ వినియోగదారులకు తమ చెల్లింపులపై ఎలాంటి అదనపు ఖర్చులు ఉండని చెప్పుకోవచ్చు. పేమెంట్ గేట్ వే కంపెనీలు వ్యాపారులపై కేంద్రం జీఎస్టీని ప్రవేశపెడితే ప్రధానంగా చిన్న వ్యాపారులు ప్రభావితం అవుతారని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం దేశంలో పేమెంట్ గేట్ వే కంపెనీలు రూ.1000 లావాదేవీపై వ్యాపారి నుంచి 1 శాతం గేట్‌వే రుసుము వసూలు చేస్తున్నాయి. అంటే రూ.1000 లావాదేవీకి రూ.10 వ్యాపారులు పేమెంట్ గేట్‌వే కంపెనీకి చెల్లిస్తాయి. అయితే దీనిపై కేంద్రం కొత్తగా 18 శాతం జీఎస్టీని ప్రవేశపెడితే ఈ ఖర్చు సదరు వ్యాపారికి రూ.11.80కి పెరగనుందని తెలుస్తోంది.

# స్టాక్ మార్కెట్‌లో ఎస్‌జీబీలను కొనండిలా

సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్‌జీబీ)ను.. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తేదీల్లో ప్రైమరీ మార్కెట్ నుంచి లేదా ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈల ద్వారా సెకండరీ మార్కెట్ నుంచి కొనవచ్చు. స్టాక్ మార్కెట్ల విషయానికే వస్తే.. సెకండరీ మార్కెట్‌లో ఎస్‌జీబీల ధర వాటి సైప్లై, డిమాండ్ల ఆధారంగా ఉంటుంది. స్పాట్ మార్కెట్‌లో భౌతికంగారానికున్న రేటుకన్నా ఎస్‌జీబీల విలువ తక్కువగా ట్రేడ్ అవుతూ ఉంటుంది.కాగా, తొలుత ఎన్‌ఎస్‌ఈ, బీఎస్‌ఈల్లో అధిక రాబడిగల రాయితీ ఎస్‌జీబీలు దొరుకుతాయా? అన్నది చూడాలి. కొనుగోలులో వాటికే మొదటి ప్రాధాన్యం ఇవ్వడం లాభదాయకం. ఇక మీ డీమ్యాట్ ఖాతాలో ఎస్‌జీబీ స్క్రిప్ కోడ్‌ను అన్వేషించి, ఆర్డర్ చేయవచ్చు.




మరుసటిరోజు మీ డీమ్యాట్ ఖాతాలో బాండ్లు జమవుతాయి.

# కోల్‌కతాకు కొత్త మెంటార్.. రేసులో దిగ్గజ క్రికెటర్లు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ కొత్త మెంటార్ వేటలో పడింది. కోల్‌కతా జట్టు మూడో ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడడంలో కీలకమైన గౌతం గంభీం స్థానాన్ని భర్తీ చేయడంపై ఫ్రాంచైజీ దృష్టి పెట్టింది. 17వ సీజన్ తర్వాత గౌతీ.. టీమిండియా హెడ్‌కోచ్‌గా వెళ్లడంతో కొత్త మెంటార్ ఎంపిక కోల్‌కతాకు అనివార్యమైంది. 18వ సీజన్ మొదలయ్యే లోపే ఆ పని పూర్తి చేయాలని యాజమాన్యం పట్టుదలతో ఉంది ఈ నేపథ్యంలో దిగ్గజ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్ ను కేకేఆర్ ఫ్రాంచైజీ సంప్రదించినట్టు సమాచారం. గంభీర్ స్థానంలో మెంటార్‌గా కలిస్ అయితే బాగుంటుందని కోల్‌కతా యాజమాన్యం భావిస్తోంది. గతంలో ఈ లెజెండరీ ఆల్‌రౌండర్ కోల్‌కతాకు ఆడాడు. ఆ తర్వాత బ్యాటింగ్ కన్సల్టెంట్‌గానూ ఆ జట్టుపై తన ముద్ర వేశాడు. అందుకని కలిస్‌ను మెంటార్‌గా తీసుకోవాలని కోల్‌కతా అనుకుంటోంది.

**ఐపీఎల్ ట్రోఫీతో కోల్‌కతా ఆటగాళ్లు**

ఇక కోచ్‌గా ఆస్ట్రేలియా లెజెండ్ రికీ పాంటింగ్ ను నియమించేందుకు ఆ ఫ్రాంచైజీ యాజమాన్యం



పావులు కదుపుతోంది. ఈమధ్యే ఢిల్లీ క్యాపిటల్స్ పాంటింగ్‌ను కోచ్‌గా తొలగించింది. అయినా సరే బాధ పడకుండా.. 'నేను మళ్లీ ఐపీఎల్‌లో కోచింగ్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాన'ని ఆసీస్ లెజెండ్ ప్రకటించాడు. దాంతో, అతడి ఐపీఎల్ అనుభవాన్ని సొమ్ము చేసుకోవాలని కోల్‌కతా అనుకుంటోంది.

**హైదరాబాద్‌ను చిత్తుగా ఓడించి..**

ఐపీఎల్ 17వ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. మెంటార్‌గా గౌతం గంభీర్ రాకతో ఆ జట్టు ఆటే మారిపోయింది. ఓపెనర్‌గా సునీల్ నరైన ఫిల్ సాల్ట్ లు విధ్వంసం సృష్టించగా.. మిస్చెల్ స్టార్క్ యార్కర్లతో బెంబేలెత్తించాడు. ఇక మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రత్యర్థి బ్యాటర్లను భయపెట్టాడు. లీగ్ దశలో ఒక్క ఓటమి మినహా వరుస విజయాలతో కోల్‌కతా ఫైనల్‌కు దూసుకెళ్లింది. టైటిల్ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్(ను కోల్‌కతా చిత్తుగా ఓడించింది. తొలుత హైదరాబాద్‌ను 113 పరుగులకే కట్టడి చేసిన కోల్‌కతా స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. 8 వికెట్ల తేడాతో జయభేరి మోగించి 10 ఏండ్ల నిరీక్షణకు తెరదించుతూ ఐపీఎల్ ట్రోఫీని అందుకుంది.

# టెస్టులలో రిషభ్ రీఎంట్రీ

**-బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు భారత జట్టు ప్రకటన**

**ముంబై:** రెండేండ్ల క్రితం కారు ప్రమాదంలో గాయపడి గతేడాది పరిమిత ఓవర్ల క్రికెట్‌లో పునరాగమనం చేసిన భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ సుమారు 20 నెలల తర్వాత టెస్టు జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. బంగ్లాదేశ్‌తో ఈనెల 19 నుంచి చెన్నై వేదికగా జరుగబోయే తొలి టెస్టుకు ప్రకటించిన జట్టులో అతడు చోటు దక్కించుకున్నాడు. ఈ మేరకు ఆదివారం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ రోహిత్ శర్మ సారథ్యంలోని 16 మంది సభ్యుల భారత జట్టును ప్రకటించింది. ఈ ఏడాది ఆరంభంలో ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు



దూరమైన విరాట్ కోహ్లీ తిరిగి జట్టుతో చేరనుండగా టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత ఏస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా సైతం చెన్నై టెస్టులో ఆడనున్నాడు. దులీప్ ట్రోఫీలో ఆకట్టుకుంటున్న యూపీ పేసర్ యశ దయాళ్ సర్‌ప్రైజ్ ప్యాకేజీగా జట్టులోకి వచ్చాడు. సీనియర్ పేసర్ షమీకి నిరాశ తప్పలేదు.

**తొలి టెస్టుకు భారత జట్టు:** రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కెఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా, యశ్ దయాళ్

## స్పోర్ట్స్

## ముషీర్, దయాల్ విజృంభణ.. ఇండియా బీ సంచలన విజయం



క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. ఓటమి అంచున నిలిచిన జట్టు అనూహ్యంగా గెలుపొందడం.. విజయం తథ్యమనుకున్న జట్టు దారుణ పరాభవం ఎదురవ్వడం చాలా సందర్భాల్లో చూశాం. ఇప్పుడు భారత దేశవాళీ క్రికెట్‌లోనూ అద్భుతం జరిగింది. 'ఇండియా బీ' జట్టు సంచలన విజయం సాధించింది. దులీప్ ట్రోఫీ లో 'ఇండియా ఏ'ను చిత్తుగా ఓడించింది. తొలుత ముషీర్ ఖాన్(181) సెంచరీతో కోలుకున్న ఇండియా బీ.. ఆ తర్వాత బౌలర్ల జోరుతో శుభ్‌మన్ గిల్ బృందానికి చెక్ పెట్టింది. భారీ ఛేదనలో ఇండియా ఏ స్టార్ కేఎల్ రాహుల్(57) హాఫ్ సెంచరీతో పోరాడినా ఫలితం లేకపోయింది. పేసర్లు యశ్ దయాల్(3/50), ముకేశ్ కుమార్(2/50)లు విజృంభించగా.. ఇండియా ఏ జట్టు 76 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. సూపర్ సెంచరీతో మ్యాచ్‌ను మలుపుతిప్పిన ముషీర్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

**-ఇద్దరి రికార్డు భాగస్వామ్యం**

దులీప్ ట్రోఫీలో స్టార్లతో కూడిన ఇండియా బీ జట్టు ఇండియా ఏకు షాకిచ్చింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇండియా ఏను కట్టడి చేసిన ఇండియా ఏ.. అనంతరం 90/7తో ఆలౌట్ ప్రమాదంలో పడింది. అయితే.. మిడిలార్డర్ బ్యాటర్ ముషీర్ ఖాన్(181) అద్భుతంగా ఆడి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. నవ్‌దీప్ సైనీ(56)తో కలిసి 8వ వికెట్‌కు 205 పరుగుల భాగస్వామ్యంతో జట్టు స్కోర్ 300 దాటించాడు.




Printed, published and Owned by Tarigoppula Mahender, Printers Karshak Art Printers,Hyderabad
and Published by office 2-6-376, Jaipuri Colony, Nagole Village, Uppal Mandal, District Ranga Reddy,Post GSI, 500068-Telangana
RNI No. APTEL/2012/46853. E Mail. ID: prajaswecha@gmail.com, Web Site, www.prajaswecha.com cell 9381910611,7989289492